# వార్తలు@

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

మార్చి 2020

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

'కళ'ను వేడుకగా జరుపుకోవడానికి మరియు కళను ఎల్విపిఇఐకి ఒక మౌలికభాగంగా చేయడంలో కీలకపాత్ర పోషించిన సూర్యప్రకాష్‌కు నివాళిగా కళాకారుల వర్క్‌షాప్ వారంరోజులపాటు నిర్వహించబడింది.





సంస్థలో రూపొందించిన నవీన సాంకేతికత మరియు ఉత్పాదనలను ప్రదర్శించడానికి మరియు కొత్తగా రూపొందించిన 'హెల్త్ కేర్ ఇన్‌క్యుబేటర్'ను ప్రోత్సహించడానికి ఎల్విపిఇఐనుంచి ఒక బృందం బయోఏషియా 2020 సమావేశంలో పాల్గొన్నది.






ఒడిషా రాష్ట్రంలో దృష్టి పునరావాస సేవల పరిధిని మరియు విస్తరణను మరింత మెరుగుపరిచేందుకు, వైకల్యాల రంగంలో పనిచేస్తున్న వివిధ రాష్ట్రాల ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసారు.

ఆల్ ఇండియా ఆఫ్తల్మలాజికల్ సొసైటీ (ఏఐఓఎస్) నిర్వహించిన ఆల్ ఇండియా ఆఫ్తల్మలాజికల్ కాన్ఫరెన్స్ (ఏఐఓసి)లో ఎల్విపిఇఐ బృందం అనేక పురస్కారాలను గెలుచుకున్నారు.

డా గుళ్ళపల్లి ఎన్ రావు: భారతీయ నేత్ర వైద్యరంగం మరియు దేశంలో నేత్ర సంరక్షణకు చేసిన కృషికి గుర్తింపుగా ఏఐఓఎస్ ఐదు ఎండోమెంట్ ఉపన్యాసాలను ఏర్పాటుచేసింది: (ఎ) వీటిలో ఒకదానికి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పూర్వ డైరెక్టర్ మరియు డా రావుకు మార్గదర్శి అయిన కీ.శే. ప్రొఫెసర్ ఎల్ పి అగర్వాల్ పేరు పెట్టారు. ప్రారంభ "ప్రొఫెసర్ ఎల్ పి అగర్వాల్ ఎండోమెంట్ ఉపన్యాసం" డా రావు వెలువరించారు (బి) అదనంగా, 'డా గుళ్ళపల్లి ఎన్ రావు ఏఐఓఎస్ ఎండోమెంట్ ఉపన్యాసం' స్థాపించబడింది మరియు దీనిని మధురైలోని అరవింద్ ఐ హాస్పిటల్ పూర్వ డైరెక్టర్ మరియు కార్నియా విభాగాధిపతి డా ఎం శ్రీనివాసన్ వెలువరించారు.

డా సోమశిలా మూర్తి: (ఎ) సభ్యత్వ ఎన్నిక, ఏఐఓఎస్ సైంటిఫిక్ కమిటీ (బి) యూవియా విభాగంలో నర్సింగ్ ఎ రావ్ ఉత్తమ ఫ్రీ పేపర్ పురస్కారం అందుకున్నారు.

డా స్వప్న షాన్‌బాగ్: ఏఐఓఎస్-ఐజెవొ పురస్కారం అందుకున్నారు.

డా ఉమేష్ చంద్ర బెహరా: రెండు పురస్కారాలు (ఎ) ఉత్తమ విడియో - యాంటీరియర్ సెగ్మెంట్ విభాగం (బి) ఉత్తమ రన్నర్-అప్ విడియో - నూతన శస్త్రచికిత్సా ప్రక్రియ అందుకున్నారు.

డా ఓషిన్ బన్సల్: ఉత్తమ విడియో - ప్రత్యేక ఆసక్తి విభాగంలో పురస్కారాన్ని అందుకున్నారు.

డా అనిల్ కె మండల్: భారతదేశ అంతర్జాతీయ ఆఫ్తాల్మిక్ హీరోగా సత్కరించబడ్డారు.

డా తర్జని దవే: భారతదేశ అంతర్జాతీయ ఆఫ్తాల్మిక్ హీరోగా సత్కరించబడ్డారు.

డా వివేక్ దవే: (ఎ) భారతదేశ అంతర్జాతీయ ఆఫ్తాల్మిక్ హీరోగా సత్కరించబడ్డారు (బి) సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ఉత్తమ ఐజెవో ప్రచురణలు (సి) 'ఫ్రీ పేపర్స్ - రెటీనా' విభాగంలో ఉత్తమమైనవాటిలో ప్రథమ 4లో ఒకటిగా పేర్కొనబడింది.



ఏఐఓసి 2020లో ఎల్విపిఇఐ పూర్వ విద్యార్థుల సమావేశం

## అవగాహన

గ్లకోమాను మీ చూపును దోచుకోనివ్వకండి. తెలుసుకోండి మరియు సకాలంలో చర్యలు తీసుకోండి.

మరింత చదవండి:
*www.lvpei.org*

ప్రపంచ గ్లకోమా వారం:
8-14 మార్చి 2020

## పురస్కారాలు మరియు గౌరవాలు

డా స్వాతి కలికి: క్లినికల్ అండ్ ఎక్స్‌పెరిమెంటల్ ఆఫ్తల్మాలజీ జర్నల్‌కు 'సెక్షన్ ఎడిటర్ - ఆక్యులర్ ఆంకాలజీ'గా నియమితులయ్యారు.

డా సుజాతా దాస్: ఒడిషా కటక్‌లోని రావెన్ షా విశ్వవిద్యాలయంచే డి.ఎస్.సి (అనొరిస్ కాసా)తో పురస్కరించబడ్డారు.



సర్ఫ్రాజ్ బిన్ బాషా: కాంటాక్ట్ లెన్స్ అండ్ ఇమేజింగ్ సింపోజియంలో 'కాంటాక్ట్ లెన్స్ అండ్ యాంటీరియర్ సెగ్మెంట్ ఫోటో పోటీ'లో మొదటి బహుమతిని గెలుచుకున్నారు.

### అంతర్జాతీయ పర్యటన పురస్కారాలు

డా పొన్నూరి గొట్టిపాటి (కన్సల్టెంట్ గ్రాంట్స్ మేనేజర్): ఇంటర్నేషనల్ నెట్ వర్క్ ఆఫ్ రిసెర్చ్ మేనేజ్‌మెంట్ సొసైటీస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి ఇండియా అలెయన్స్ ఐఎన్ఒఆర్ఎంఎస్ 2020 పర్యటనా పురస్కారాన్ని పొందారు.

సంజుక్తా గుహా (పీహెచ్ డి విద్యార్థి), ముఖేష్ దామల (పీహెచ్ డి విద్యార్థి) & డా ప్రవీణ్ జోసెఫ్ ఎస్ (సీనియర్ రిసెర్చ్ ఫెల్లో): అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆఫ్తల్మాలజీ (ఆర్వో) వార్షిక సమావేశంలో పాల్గొనడానికి పర్యటన పురస్కారాలను అందుకున్నారు.

## పరిశోధనా దృష్టి

ఒక రకమైన కంటి ఇన్ఫ్లమేషన్ అయిన యూవైటిస్‌కు ప్రస్తుతం కోర్టికోస్టెరాయిడ్లు మరియు ఇమ్యునోసప్రెస్సివ్ మందులతో చికిత్స చేయబడుతున్నది. అయితే, ఈ మందులు కొందరు రోగులకు ఆశించిన ఫలితాలను అందించడంలో విఫలమవుతాయి. తత్ఫలితంగా దీర్ఘకాలిక నొప్పి మరియు దృష్టిలో సర్దుబాటు జరుగుతుంది.




డా సౌమ్యవ బసు నేతృత్వంలోని బృందం అటువంటి రోగులను అధ్యయనంచేసి వారి కళ్ళల్లో 'మల్టీ డ్రగ్-రెసిస్టెంట్' మాంసకృత్తుల ఉనికిని కనుగొన్నారు. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ మందులకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. శరీరంలో ఇతర రకాల ఇన్ఫ్లమేషన్లో ఈ మాంసకృత్తుల ఉనికిని గత అధ్యయనాలు వివరించాయి. కానీ, అవి కంటినికూడా ప్రభావితం చేయగలవని ఈ అధ్యయనంద్వారా మాత్రమే వెల్లడయింది. ఎండిఆర్ మాంసకృత్తులను ఎదుర్కొనడానికి సాధ్యమయిన విరుగుడుగా 'సైక్లోస్పోరిన్' ఔషదాన్ని బృందం గుర్తించింది కూడా.



మౌలిక శాస్త్రీయ పరిశోధనా విద్యార్థులకు తమ కృషిని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడానికి మరియు తోటి సహచరులు మరియు శాస్త్రవేత్తలతో సంభాషించే ఒక అవకాశాన్ని కూడా పొందడానికి ఎల్విపిఇఐలో ఒక పరిశోధనా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోసిస్‌లో మోలెక్యులర్ ఆంకాలజీ లాబరేటరీ అధిపతి డా మురళీధరన్ భాష్యం మరియు విశిష్ట పూర్వ విద్యార్థి అతిథిగా సిఎంట్ లిమిటెడ్‌లో గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ డా విద్యాలత పర్మం ఇందులో పాల్గొన్నారు.

## విద్య: నిరంతర వైద్య విద్య, వర్క్ షాపులు



ఒక కేంద్రీకృత బృంద సమావేశం యూవైటిస్ అన్‌కోడెడ్ 2లో 7 వివిధ రాష్ట్రాలనుంచి 22 ప్రతినిధులు పాల్గొన్నారు మరియు ఎల్విపిఇఐ ఫెల్లోలు మరియు ఫాకల్టీతో సహా 31 ప్రతినిధులు వెబినార్‌ద్వారా అనుసంధించబడ్డారు. ఈ సమావేశం యూవైటిస్‌లోని సాధారణ కేసులు, ఇమేజింగ్ పాత్ర, కార్టికోస్టెరాయిడ్ల ఉపయోగం మరియు ఈ వ్యాధికి మెరుగైన నిర్వహణ మరియు చికిత్సలపై కేంద్రీకరించింది.

అంతర్గత సామర్థ్యం పెంపు

- అక్కౌంట్స్ బృందానికి నిరంతర వృత్తి అభివృద్ధి శిక్షణ



## వార్షికోత్సవాలు

ఫిబ్రవరిలో 9 దృష్టి కేంద్రాలు, 4 ద్వితీయశ్రేణి కేంద్రాలు మరియు విజయవాడలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం తమ వార్షికోత్సవాలను జరుపుకున్నాయి.



## ప్రారంభోత్సవాలు

184వ దృష్టి కేంద్రం మరియు రెండవ 'సాంకేతిక-సాధికార ప్రాథమిక కంటి సంరక్షణా కేంద్రం' తెలంగాణా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామంలో స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ సహకారంతో ప్రారంభించబడింది.




ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భువనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org